# మనం
మెదక్ సంగారెడ్డి సిద్దిపేట
గురువారం | 16 | నవంబర్ | 2023 | పేజీలు : 8




## సంగారెడ్డిలో కాంగ్రెస్‌కు భారీ షాక్
-కాంగ్రెస్ పార్టీకి పిసిసి ఉపాధ్యక్షులు గాలి అనిల్ కుమార్ రాజీనామా



5 లో

- నాడు మంజీరాలో దుమ్ము లేసేది
- ఎన్నికలొస్తే ఆగం కావద్దు
- మంచోళ్లకు ఓటేస్తే మంచే జరుగుతది
- సంక్షేమంలో నెంబర్ వన్ మనమే
- రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్

# ధరణి లేకుంటే దళారుల రాజ్యమే




మెదక్/సిద్దిపేట, నవంబర్ 15, మనం న్యూస్ ప్రతినిధిః రైతుబంధు రావడంలో ఇబ్బంది లేదు, జాగల లొల్లీలు లేవు, మీ భూమి హక్కులు మీ బొటనవేలి మీదే... ఇలాంటి ధరణిని కొంతమంది తీసేస్తామంటూ మాట్లాడుతున్నారని, ధరణిని తీసేస్తే మళ్లీ దళారుల రాజ్యమే వస్తదని రాష్ట్ర ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా మెదక్ బిఆర్ఎస్ అభ్యర్థి పద్మాదేవేందర్‌రెడ్డికి మద్ధతుగా రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ మెదక్‌లో నిర్వహించిన ప్రజా ఆశీర్వాద సభకు హాజరయ్యారు. ఈ సందర్భంగా కేసీఆర్ మాట్లాడుతూ ఎన్నికలొచ్చాయంటే కొన్ని పార్టీలు ఆగమాగం, అడివడివి చేస్తాయని, అబద్ధాలు చెబుతాయని, అభాండాలు వేస్తాయని, కానీ ప్రజాస్వామ్య పరిరక్షణ మీ చేతుల్లోనే ఉందన్నారు. జనాన్ని మోసం చేద్దామనో, అలవిగాని వాగ్ధానాలు ఇచ్చే ప్రజలను మోసం చేసే ప్రక్రియ ప్రజాస్వామ్య పరిణతికి మంచిది కాదు. ఏ పార్టీ మంచిదో, ఏ అభ్యర్థి మంచోడో ఓటేసే ముందు ఒక్కసారి ఆలోచిస్తే భవిష్యత్తు బాగుంటుందన్నారు. అభ్యర్థుల చరిత్ర చూడాలి, ఆ పార్టీల చరిత్రా చూడాలి.... అప్పుడే ఏ పార్టీకి అధికారం ఇవ్వాలో ఒక అంచనా వస్తుందన్నారు. ఐదేండ్లకోసారి ఎన్నికలొస్తాయి... పోతాయి.. కానీ గెలిచిన ఎమ్మెల్యే ప్రభుత్వంలో ఉంటాడా, ప్రతిపక్షంలో ఉంటాడా..? మిగతా 2లో..

## ప్రగతికి పట్టం కట్టాలి

కుటుంబ మనిషి హరీష్‌రావు...

మరింత అభివృద్ధి జరగాలంటే బిఆర్ఎస్‌కే ఓటేయాలి



8 లో



## ఉద్యమ నాయకులను గెంటేసిన పార్టీ బిఆర్ఎస్

- నై తెలంగాణ అన్నోళ్లకే బిఆర్ఎస్‌లో హోదాలు
- అబద్ధాల్లో హరీష్‌రావును మించిన వ్యక్తి మరొకరు లేరు
- బెల్టు షాపుల ద్వారా మద్యం అమ్మకాలకు ప్రభుత్వం ప్రోత్సాహం
- అవినీతి బిఆర్ఎస్‌ను ఇంటికి పంపిద్దాం.... బీజేపితోనే సమగ్రాభివృద్ధి సాధ్యం
- బీజేపి దుబ్బాక ఎమ్మెల్యే అభ్యర్థి రఘునందన్‌రావు



టౌన్, నవంబర్ 15, మనం న్యూస్ః తెలంగాణ రాష్ట్రం కోసం ఉద్యమించిన నాయకులు తెరాస పార్టీ నుండి తరిమివేయబడ్డారని, నై తెలం గాణ అన్న నాయకులు నేడు బిఆర్ఎస్ పార్టీలో ప్రభుత్వంలో మంత్రి పదవులు అనుభవిస్తున్నారని, తెలంగాణ ద్రోహులకే బిఆర్ఎస్ పార్టీ పెద్దపీట మిగతా 2లో..

## మానవత్వం చాటుకున్న ఏజెడ్ ఫౌండేషన్ ఛైర్మన్ జుబేర్ పాషా

### బాధితుడి చికిత్సకు రూ.1 లక్ష ఆర్థిక సాయం



ములుగు, నవంబర్ 15, మనం న్యూస్: సాటి మనిషికి కష్టం వచ్చిందని తెలిస్తే చాలు వెంటనే స్పందించి ఆయనకు తోచిన సాయం చేస్తూ ప్రజా సేవలో తరించే వ్యక్తి రాష్ట్ర యువత విభాగం ఉపాధ్యక్షులు, ఏజెడ్ ఫౌండేషన్ వ్యవస్థాపక ఛైర్మన్ మహమ్మద్ జుబేర్ పాషా. అయితే ములుగు మండల కేంద్రానికి చెందిన దూసరి భాస్కర్ గౌడ్‌కు రెండు కిడ్నిలు ఫెయిల్‌కాగా వైద్యులు అతనికి ఆపరేషన్ తప్పనిసరి అని, ఆపరేషన్‌కు అధిక మొత్తంలో డబ్బు ఖర్చు అవుతుందని తెలిపారు. వారు పేద కుటుంబానికి చెందడంతో విషయం తెలుసుకున్న జుబేర్ పాషా వెంటనే భాస్కర్ గౌడ్ కుటుంబానికి ఆయన చికిత్స నిమిత్తం బుధవారం రూ. 1 లక్ష ఆర్థిక సాయం అందించి వారి కుటుంబానికి అండగా నిలిచారు. అదేవిధంగా పూర్తి ఆపరేషన్‌కు సంబంధించిన డబ్బులు రాజకీయ నాయకులతో మాట్లాడి సహాయం అందించేందుకు కృషి చేస్తానని ఆయన వారికి హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా వారు ఏజెడ్ ఫౌండేషన్ వ్యవస్థాపక ఛైర్మన్ జుబేర్ పాషాకు కృతజ్ఞతలు తెలిపారు.

# ధరణి లేకుంటే దళారుల రాజ్యమే

మొదటి పేజీ తరువాయి..

అనేది ఆలోచించినప్పుడే అభివృద్ధి సాధ్యమవుతుంది. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కోసం ప్రజాహక్కుల సాధన కోసమే ఈ పార్టీ పుట్టింది. గతంలో పాలించిన కాంగ్రెస్ ఏమిచ్చిందో.. ఏం తెచ్చిందో మీ అందరికీ తెలుసుకు. కనీసం తాగునీరు, సాగునీరు ఇవ్వలేరని, వారి హయాంలో మంజీరాలో దుమ్ము లేసింది. నేడు మంజీరా నిండు కుండలా పారుతోంది. తలమీదే మల్లన్న సాగర్, నీటికి కొదువ లేదు... కొత్తగా 40 వేల ఎకరాలకు సాగునీరందుతుంది. పదేళ్లలో ఏం చేశామో మీ ముందే ఉంది. సంక్షేమంలో ముందున్నాం... రైతులను ఆదుకోవడంలో ఆదర్శంగా ఉన్నాం.... సాగునీరు ఇచ్చాం... పరిశ్రమలు తెచ్చాం.... ఐటి రంగాన్ని విస్తరించి కొత్త ఉద్యోగాలిచ్చామన్నారు. రాష్ట్ర ప్రగతిని నిర్ధేశించేది తలసరి ఆదాయం. నాటి ప్రభుత్వాల హయాంలో 18వ స్థానంలో ఉన్న తెలంగాణ నేడు నెంబర్ వన్ స్థానానికి చేరింది. ఇది ఉట్టిగనే రాలే... కడుపు కాల్చుకొని కష్టపడి పని చేస్తేనే సాధ్యమైంది. కాలువల్లో పైప్‌లైన్ వేసుకొని నీళ్లు పారించుకుంటే ట్యాక్స్ లేదు... 24 గంటల ఉచిత విద్యుత్, రైతుబంధు, పండించిన పంటకు మద్ధతు ధర,





కొనుగోలు చేసిన ధాన్యానికి 72 గంటల్లో డబ్బులు, ప్రమాదవశాత్తు చనిపోతే రైతుబీమా ఇవన్నీ రైతు దిశా దశనుమార్చితే ఫలితంగా రాష్ట్ర భవిత మారిందన్నారు. కేసీఆర్‌కు పనేం లేదు.. ప్రజలు కట్టిన పన్నులతో రైతుబంధు ఇస్తున్నాడు... డబ్బులు దుబారా చేస్తున్నాడు... మీరే చెప్పండి రైతుబంధు ఉండాలా... వద్దా..? రైతుబంధు ఉండాలంటే బిడ్డ పద్మను గెలిపించండి. వద్దనుకుంటే మూడు గంటల కరెంటు, 10 హెచ్‌పి మోటార్లన్న వారిని ఆదరించండి అన్నారు. రాష్ట్రంలో 30 లక్షల మోటార్లు ఉన్నాయి, అవి కూడా 3 హెచ్‌పి, 5 హెచ్‌పి మోటార్లు, మరి 10 హెచ్‌పి మోటార్లు ఎవరిస్తారు...? ఎవరు కొనుక్కోవాలే... ఒక్కసారి ఆలోచించాలన్నారు. రామాయంపేటకు డిగ్రీ కళాశాల తెచ్చాం, బిడ్డ పద్మను గెలిపిస్తే మరింత అభివృద్ధి చేస్తామన్నారు. పద్మకు ధీటుగా కాంగ్రెస్ ఓ దిష్టిబొమ్మను నిలబెట్టింది. సందపను పెంచి పేదలకు పంచాలనే బిఆర్‌ఎస్ సర్కార్‌ను మరోసారి కోరుకుంటారో, అలవిగాని హామీలిచ్చి కర్నాటక ప్రజలను మోసం చేశారని మొత్తుకుంటున్న కాంగ్రెస్‌ను ఏం చేస్తారో మీ చేతుల్లోనే ఉందన్నారు. ఈ కార్యక్రమంలో మంత్రి హరీష్‌రావు, మాజీ ఎమ్మెల్యే మదన్‌రెడ్డి, శేరి సుభాష్‌రెడ్డి, దేవేందర్‌రెడ్డి, చందర్‌పాల్ తదితరులు పాల్గొన్నారు.

# ఉద్యమ నాయకులను గెంటేసిన పార్టీ బిఆర్ఎస్



మొదటి పేజీ తరువాయి..

వేసిందని దుబ్బాక బీజేపి ఎమ్మెల్యే అభ్యర్థి మాధవనేని రఘునందన్‌రావు మండిపడ్డారు. బుధవారం రోజున దుబ్బాక మండలం రామక్కపేట, పెద్ద చీకోడు, పద్మశాలిగడ్డ, నర్లన్‌గడ్డ, మున్సిపాలిటీ పరిధిలోని మల్లాయిపల్లి, చేర్వాపూర్, ధర్మాజీపేట వార్డులలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదల పక్షాన నిలిచేది భారతీయ జనతా పార్టీ అని, పేదల అభివృద్ధే మా నినాదమన్నారు. దేశంలో గరీబోళ్ల సంక్షేమం కోసం పాటుపడే పార్టీ ఏదైనా ఉందంటే అది బీజేపి పార్టీయే అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం గ్రామ పంచాయతీలకు 16 నెలలుగా నిధులు విడుదల చేయలేదని, కేవలం కేంద్ర ప్రభుత్వ నిధులు తప్ప రాష్ట్ర ప్రభుత్వ నిధులేమీ లేవన్నారు. రాష్ట్రంలో నూతన పెన్షన్‌లు ఇవ్వని ముఖ్యమంత్రి తాను గెలిస్తే రూ.3016లు ఇస్తానని కల్లబొల్లి మాటలు చెప్తున్నాడన్నారు. లక్ష రూపాయల రుణమాఫీ చేస్తామని గొప్పలు చెప్పిన ఈ ప్రభుత్వం ఇంత వరకు ఈ ప్రభుత్వం రైతులకు రుణమాఫీ ఎందుకు చేయలేదో చెప్పాలన్నారు. భూ సమస్యలు పరిష్కారానికి ధరణే మూలాధారమని గొప్పలు చెప్పిన ఈ ప్రభుత్వం ధరణి పేరుతో ఎంతో మంది భూములను పట్టా పాస్‌బుక్కులలో ఎక్కకుండా ఆగం చేసిందన్నారు. మంత్రి హరీష్‌రావు చీకోడు గ్రామాన్ని దత్తత తీసుకున్నాడు తప్ప ఈ గ్రామానికి చేసిందేమీ లేదన్నారు. పేదలకు డబుల్ బెడ్‌రూమ్‌లు ఇవ్వమంటే మాత్రం ఇవ్వలేదన్నారు. తాను గెలిచాకే దుబ్బాక నియోజకవర్గంలోని రోడ్లకు మహర్ధశ వచ్చిందని, ఎన్నో రోజులుగా గుంతలమయమైన రామక్కపేట రోడ్డును తిరిగి నూతన రోడ్డు వేయించానన్నారు. పెళ్లయి అత్తారింటికి వచ్చిన కొత్త కోడలి పేరును కూడా రేషన్‌కార్డులో ఎక్కించుకోలేని దౌర్భాగ్య పరిస్థితి తెలంగాణలో దాపురించిందన్నారు. కొత్త రేషన్ కార్డులు ఇవ్వడం చేతకాని ప్రభుత్వం అడుగడుగునా మాత్రం బెల్టు షాపులను పెట్టి మద్యం అమ్మకాలను ప్రోత్సహించిందన్నారు. బిఆర్‌ఎస్ నాయకులు కుల సంఘాలను, ప్రజలను బీజేపి సమావేశాలకు బెదిరింపులకు గురి చేస్తున్నారని, వారెన్ని బెదిరింపులకు గురి చేసినా ప్రజలు కమలం గుర్తు వైపే ఉన్నారన్నారు. తెలంగాణ రాష్ట్రం రాకముందు వంద రూపాయలు వచ్చే కరెంటు బిల్లు నేడు పేద, మధ్యతరగతికి వేయి పై చిలుకే బిల్లు వస్తుందని, దీన్నిబట్టే ఈ ప్రభుత్వానికి పేదల పట్ల ఉన్న చిత్తశుద్ధి తెలుస్తుందన్నారు. బిఆర్‌ఎస్ పార్టీ తరుపున పోటీ చేస్తున్న ఎంపి కొత్త ప్రభాకర్‌రెడ్డికి దుబ్బాక నియోజకవర్గంలో ఉన్న ఊర్ల పేర్లు కూడా తెలియదని, దీన్నిబట్టే ఎంపికి నియోజకవర్గంపై ఉన్న పట్టేంటో తెలుస్తుందన్నారు. ఎంపి కొత్త ప్రభాకర్‌రెడ్డి ఎంపి నిధులను దుబ్బాక నియోజకవర్గానికి ఎందుకు తీసుకురాలేదో ప్రజలకు సమాధానం చెప్పాలన్నారు. దుబ్బాక నియోజకవర్గంపై సిద్దిపేట పెత్తనం చెలాయించబోనివ్వమని, దుబ్బాకపై సవతి తల్లి ప్రేమ చూపిస్తున్న హరీష్‌రావుకు తగిన బుద్ధి చెప్పాలన్నారు. అబద్ధాలు చెప్పడంలో హరీష్‌రావును మించిన మనిషి మరొకడు లేడన్నారు. దుబ్బాక అభివృద్ధి కోసం ఏం చేశారని అడుగుతున్న బిఆర్‌ఎస్ నాయకులకు ఒకటే సమాధానం చెప్తున్నానని, తన సొంత నిధులతో రూ.40 లక్షలు వెచ్చించి దుబ్బాకకు నూతన ఆంబులెన్స్‌ను అందించానన్నారు. గ్రామగ్రామాన హైమాస్ట్ లైట్లు, యువతీ యువకులకు ఉపాధి అందించాలనే లక్ష్యంతో 1700 మందికి ఉద్యోగాలిప్పించానన్నారు. పదివేల పై చిలుకు యువతకు, పెద్దలకు ఉచితంగా డ్రైవింగ్ లైసెన్స్‌లు అందించడం జరిగిందన్నారు. ఎంపి కొత్త ప్రభాకర్‌రెడ్డిపై ఎవరో దాడి చేస్తే అది బీజేపి వారు చేశారని బూటకపు మాటలు మాట్లాడుతున్నారని, అది చాలా బాధాకరమన్నారు. కేంద్రంలోని నరేంద్రమోదీ ప్రభుత్వం పేద ప్రజల కోసం కరోనా కష్ట కాలంలో ఉచితంగా వ్యాక్సిన్ వేయించిందని, అలాగేరేషన్ కార్డులు కలిగిన ఒక్కొక్కరికి ఆరు కిలోల చొప్పున బియ్యాన్ని పంపిణీ చేసిందన్నారు. ప్రజలకు ఇబ్బందులు తలెత్తవద్దని, ఐదు సంవత్సరాలు ఈ ఉచిత బియ్యం పంపిణీ చేయనుందన్నారు. తెలంగాణ ప్రభుత్వం ఇంటికి ఒకటే పెన్షన్ అందిస్తుందని, కానీ రాష్ట్రంలో బీజేపి ప్రభుత్వం ఏర్పడిన వెంటనే ఇంట్లోని ఇద్దరికి ఆసరా పించన్‌లు అందించనుందన్నారు. ఎన్నికల ముందు కల్లబొల్లి మాటలు చెప్పే పార్టీలను నమ్మవద్దని, గరీబోళ్ల పార్టీ అయిన, పేదల అభ్యున్నతికే పాటుపడే పార్టీ అయిన బీజేపి పార్టీని ఆదరించి గెలిపించాలన్నారు. అనంతరం దుబ్బాక మండలం పెద్దచీకోడు గ్రామానికి చెందిన ఆయా పార్టీల నాయకులు రఘునందన్‌రావు సమక్షంలో బీజేపిలో చేరారు. ఈ సందర్భంగా వారికి ఆయన పార్టీ కండువా కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అంబటి బాలేష్ గౌడ్, అసెంబ్లీ కన్వీనర్ ఎస్ఎన్‌చారి, మండల పార్టీ అధ్యక్షులు అంబటి శివప్రసాద్ గౌడ్, మున్సిపల్ అధ్యక్షులు కిష్టమ్మగారి సుభాష్‌రెడ్డి, మచ్చ శ్రీనివాస్, పుట్ట వంశీ, సుంకు ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.



# ఒకేచోట కొలువుదీరనున్న అష్టాదశ శక్తిపీఠాలు

**ప్రపంచ ప్రసిద్ధిగాంచేలా అష్టాదశ శక్తిపీఠ**

**ఉమారామలింగేశ్వర స్వామి దేవాలయం**

**ఆనంద నిలయ ఆవరణలో ప్రతిష్టా మహోత్సవాలు**

**రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు రమణాచారి**



కొండపాక, నవంబర్ 15, మనం న్యూస్: ప్రపంచ ప్రిసిద్ధి చెందేలా అష్టాదశ శక్తిపీఠ సహిత ఉమా రామలింగేశ్వర స్వామి దేవాలయం నిర్మాణం సిద్దిపేట జిల్లా కొండపాక ఆనంద నిలయం ఆవరణలో చేపట్టినట్లు ఆనంద నిలయం ట్రస్టు సలహాదారు, ప్రభుత్వ సలహాదారు, రిటైర్డ్ ఐఏఎస్ కె.వి. రమణాచారి తెలిపారు. కొండపాకలోని అష్టాదశ శక్తిపీఠ దేవాలయం ఆవరణలో ట్రస్టు సభ్యులతో కలిసి బుధవారం ప్రతిష్టా మహోత్సవ శుభ పత్రికను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొండపాక ఆనంద నిలయంలో వృద్ధాశ్రమం, అనాథ పిల్లల బాసదనం, సత్యసాయి బాలికల విద్యాలయం, సత్యసాయి వైద్యాలయం నిర్వహిస్తున్నామని, ందులో ఇలాంటి శక్తిమయమైన మరో దేవాలయాన్ని ఏర్పాటు చేయడం ఈ ప్రాంత ప్రజల అదృష్టమన్నారు. సిద్దిపేటకు చెందిన గట్టు రాం రాజేశం గుప్తా సత్సంకల్పంతో ఆయన అందించిన కోటిన్నర రూపాయల సహాయంతో దేవాలయ నిర్మాణ పనులు ప్రారంభమయ్యాయని, సుమారు రైదున్న కోట్లతో అష్టాదశ శక్తిపీఠ దేవాలయం



పూర్తి దశకు చేరుకుందన్నారు. ఈనెల 25 నుండి 27 వరకు ప్రతిష్ఠా మహోత్సవాలు జరుగుతాయని, 27న ప్రాతఃకాలంలో పుష్పగిరి పీఠాధీశ్వరులు విద్యాశంకర భారతి స్వామి, గురు మదనానంద సరస్వతి పీఠాధీశ్వరులు మాధవానంద సరస్వతి స్వామి వారి పర్యవేక్షణలో కార్యక్రమాలు జరుగుతాయన్నారు. అష్టాదశ శక్తిపీఠం ఏర్పాటు చేయడం దేశంలోనే మొదటిదని, ఎక్కడా లేని విధంగా నిర్మాణం జరిగిందని, ప్రపంచ ప్రసిద్ధిగాంచిన ఆలయంగా ఈ ఆలయం నిలుస్తుందన్నారు. అష్టాదశ అమ్మవార్లతోపాటు ఉమా రామలింగేశ్వర స్వామి సుబ్రహ్మణ్య స్వామి, గణపతి దేవాలయాలను నిర్మించామని, వాటి ప్రతిష్టా కార్యక్రమాలు జరుగనున్నాయన్నారు. అష్టాదశ శక్తిపీఠాలను ఒకేచోట ఏర్పాటు చేయడం దేశంలో ఎక్కడా లేదన్నారు. 23 మంది ఫౌండర్ ట్రస్టులుగా ఏర్పడి ఓ మంచి కార్యక్రమానికి శ్రీకారం చుట్టారన్నారు. మూడు రోజుల దైవ కార్యక్రమంలో అందరూ పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. అలాగే నిర్వాహక బృందం క్రమశిక్షణతో జాగ్రత్తగా కార్యక్రమాలను విజయవంతం చేయాలని తెలిపారు. విగ్రహాలను తిరుపతి, చెన్నై నుండి తీసుకువస్తున్నట్లు, అలాగే ఉమా రామలింగేశ్వర స్వామి మర్కత లింగాన్ని ప్రతిష్టించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ట్రస్టు అధ్యక్షులు అయిత నాగరాజు, మహంకాళి రాజేశ్వరరావు, పెద్ది వైకుంఠం, గట్టు అమర్‌నాథ్, గట్టు రవి, గట్టు శ్రీనివాస్, రిటైర్డ్ ఇంజనీర్ కొండలరావు తదితరులు పాల్గొన్నారు.

# తల్లి బిడ్డకు ఉచిత వైద్యం

**-సురభిలో తల్లి బిడ్డ సంరక్షణ పథకం**

**-పుట్టినబిడ్డ కుటుంబ సభ్యులకూ ఉచిత వైద్యం**

**-ప్రకటించిన సురభి ఛైర్మన్ హరేందర్‌రావు**



సిద్దిపేట అర్బన్, నవంబర్ 15, మనం న్యూస్: సురభి మెడికల్ కళాశాలలో పుట్టిన పాప తల్లిదండ్రులకు, వారి కుటుంబ సభ్యులకు కూడా ఉచిత వైద్యం అందించనున్నట్లు సురభి ఛైర్మన్ హరేందర్‌రావు తెలిపారు. నవంబర్ 14 బాలల దినోత్సవం సందర్భంగా సిద్దిపేట అర్బన్ మండలం మిట్టపల్లి సమీపంలోని సురభి మెడికల్ కళాశాల ఆసుపత్రిలో బుధవారం సురభి తల్లి బిడ్డల సంరక్షణ పథకం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈకార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన కళాశాల ఛైర్మన్ సురభి హరేందర్‌రావు మాట్లాడుతూ సురభి ఆసుపత్రిలో సుమారు 300 ఉచిత డెలివరీలు చేయడం జరిగిందని, దానికి సంబంధించి తల్లి బిడ్డలకు సమావేశం ఏర్పాటు చేసి పాపలకు ఉచితంగా డ్రెస్, ఆడుకోవడానికి ఆటబొమ్మలు అందించడంతోపాటు అవసరమైన వారికి పరీక్షలు ఉచితంగా నిర్వహించి భోజనం ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా ఇకపై సురభి మెడికల్ కళాశాల ఆసుపత్రిలో ప్రసవించిన తల్లి బిడ్డలకు ఉచిత వైద్యం అందించడంతోపాటు పాప తండ్రితోపాటు కుటుంబ సభ్యులకు కూడా కార్డు ద్వారా ఉచిత వైద్యాన్ని అందిస్తామని ఆయన ప్రకటించారు. ఈ గొప్ప పథకాన్ని ప్రవేశపెట్టడం ఎంతో సంతోషంగా ఉందని, ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. సిద్దిపేటలోని బురుజు వద్ద సురభి అర్బన్ మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రి కూడా ప్రారంభించినట్లు తెలిపారు. ఇందుకు సహకరించిన వైద్య బృందాన్ని ఛైర్మన్ అభినందించారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ రాంప్రసాద్, ఆసుపత్రి డీన్ రవి, ప్రిన్సిపల్ రమణకుమార్, సూపరిండెంట్ డాక్టర్ శివరామ చారి, అడిషనల్ సూపరిండెంట్ గోపిచంద్, గైనిక్ హెచ్ఓడి తోగరికర్, డాక్టర్లు శివలత, స్రవంతి, శేషు, వింధ్య, అపూర్వ, సందీప్, సౌజన్య, విఆర్ఓ పరశురాములు తదితరులు పాల్గొన్నారు.








## బిఆర్ఎస్ నుండి కాంగ్రెస్‌లోకి భారీగా చేరికలు

బెజ్జంకి, నవంబర్ 15, మనం న్యూస్: బిఆర్ఎస్ పాలనతో విసిగిన ప్రజలు, నాయకులు కాంగ్రెస్ వైపు చూస్తున్నారని, రాష్ట్రంలో రానున్నది కాంగ్రెస్ ప్రభుత్వమే అని బెజ్జంకి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఒగ్గ దామోదర్, మండల అధ్యక్షులు ముక్కిస రత్నాకర్‌రెడ్డిలు అన్నారు. బుధవారం రోజున బెజ్జంకి మండలంలోని నర్సింహులపల్లె గ్రామంలోని బిఆర్ఎస్ పార్టీ నుండి 50 మంది కార్యకర్తలు కాంగ్రెస్‌లో వారి సమక్షంలో చేరారు. పార్టీలో చేరిన వారిలో సర్పంచ్ కుసుంబ అంజవ్వ, వార్డు సభ్యులు జెట్టి పద్మ చంద్రయ్య, జెట్టి అశోక్, జెట్టి సారయ్య, జెట్టి అనిల్, మెటం శ్రీనివాస్, జంగపల్లి స్వామి, జంగపల్లి బాబు, ఎంద్ర బాబు, సురేష్, కుసుంబ సంపత్, కుంట సమ్మయ్యలు ఉన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామాధ్యక్షులు కుంట శ్రీనివాస్, ఆయా గ్రామాల కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## పెన్షనర్లు బ్యాంకు సేవలను సద్వినియోగం చేసుకోవాలి

**ఎస్‌బిఐ రీజనల్ మేనేజర్ అరుణ్ జ్యోతి**



సిద్దిపేట అర్బన్, నవంబర్ 15, మనం న్యూస్: స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ద్వారా ప్రభుత్వ పెన్షనర్లకు అందిస్తున్న సౌకర్యాలను, పథకాలను సద్వినియోగం చేసుకోవాలని ఎస్‌బిఐ రీజనల్ మేనేజర్ అరుణ్ జ్యోతి తెలిపారు. ఎస్‌బిఐ మోహిన్‌పుర శాఖ ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్లతో స్థానిక ప్రెస్‌క్లబ్‌లో బుధవారం అవగాహన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పెన్షన్ లోన్‌ఉ, బ్యాంకు వారు కల్పిస్తున్న ఇతర సౌకర్యాలను సదివనియోగం చేసుకోవాలన్నారు. రిటైర్డ్ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు అమ్మన చంద్రారెడ్డి మాట్లాడుతూ తాము ఎదుర్కొంటున్న వివిధ సమస్యలను బ్యాంకు వారికి సవివరంగా వివరించారు. బ్యాంక్ అధికారులు సానుకూలంగా స్పందించి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మోహిన్‌పుర బ్రాంచ్ మేనేజర్ మంజిత్ కౌర్, కృష్ణ, కనకయ్య, సంఘం అధ్యక్షులు అమ్మన చంద్రారెడ్డి, కార్యదర్శి ఆర్. రాజిరెడ్డి, జి. మహంకాళి, ఎ. రాములు, భూంరెడ్డి, గాల్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికల దృష్ట్యా వాహనాల విస్తృత తనిఖీలు

**గజ్వేల్ ఏసిపి రమేష్**



గజ్వేల్, నవంబర్ 15, మనం న్యూస్: త్వరలో జరగనున్న ఎన్నికల దృష్ట్యా వాహనాల తనిఖీలు విస్తృతంగా చేపట్టడం జరుగుతుందని గజ్వేల్ ఏసిపి రమేష్ అన్నారు. సిద్దిపేట సిపి శ్వేత ఆదేశానుసారం బుధవారం తెల్లవారుజామున గజ్వేల్ పట్టణ పరిసరాల్లోని తొమ్మిది ప్రాంతాల్లో వాహనాల తనిఖీల్లో భాగంగా ఎలాంటి ఆధారాలు లేకుండా తీసుకువెళ్తున్న రూ. 1, 05, 000లు సీజ్ చేయడం జరిగిందన్నారు. ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున ఎవరైనా డబ్బులు తీసుకువెళ్లేటప్పుడు వాటికి సంబంధించిన ఆధారాలు తప్పకుండా వెంట ఉంచుకోవాలని సూచించారు.ఆయన వెంట సిఐ జాన్‌రెడ్డి, ట్రాఫిక్ సిఐ తిరుపతి , పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# ఓటు వజ్రాయుధం

## ఎన్నికల దృష్ట్యా రెండు రోజులు వేతనంతో కూడిన సెలవులు

### -జిల్లా ఎన్నికల అధికారి ప్రశాంత్ జె పాటిల్



సిద్దిపేట రూరల్, నవంబర్ 15, మనం న్యూస్: రాష్ట్ర శాసనసభ ఎన్నికల సందర్భంగా ఈనెల 29వ తేదీన పోలింగ్ నిర్వహించనున్న జిల్లాలోని ప్రభుత్వ విద్యా సంస్థలకు, కార్యాలయాలకు, ఎన్నికల పోలింగ్ రోజు 30వ తేదీన అన్ని ప్రభుత్వ, ప్రైవేటు విద్యా సంస్థలు, కార్యాలయాలు, పరిశ్రమలకు వేతనంతో కూడిన సెలవులు, ఓట్ల లెక్కింపు కేంద్రమైన సిద్దిపేట అర్బన్ మండలం పొన్నాలలోని ఇందూర్ ఇంజనీరింగ్ కళాశాలకు ఓటింగ్ కౌంటింగ్‌కు ఒక రోజు ముందు, ఓట్ల లెక్కింపు రోజు డిసెంబర్ 3న వేతనంతో కూడిన సెలవులు ప్రకటిస్తున్నట్లు జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ప్రశాంత్ జీవన్ పాటిల్ ఒక ప్రకటనలో తెలిపారు.

## సిటీ పోలీస్ యాక్ట్ అమలు



సిద్దిపేట రూరల్, నవంబర్ 15, మనం న్యూస్: సిద్దిపేట జిల్లా పోలీస్ కమీషనరేట్ పరిధిలో నేటి నుండి 23వ తేదీ ఉదయం 6 గంటల వరకు సిటీ పోలీస్ యాక్ట్ అమలులో ఉంటుందని సిపి శ్వేత ఒక ప్రకటనలో తెలిపారు. కమీషనరేట్ పరిధిలో ఎలాంటి ధర్నాలు, ర్యాలీలు, రాస్తారోకోలు, సభలు, సమావేశాలు నిర్వహించకూడదని తెలిపారు. ముందస్తు అనుమతితో కార్యక్రమాలు నిర్వహించాలని, శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటా మన్నారు. నిరంతరం శాంతిభద్రతల పరిరక్షణకు శ్రమిస్తున్న పోలీసులకు ప్రజలు సహకరించాలని సూచించారు.

## జోరందుకున్న కాంగ్రెస్ ప్రచారం



జగదేవ్‌పూర్, నవంబర్ 15, మనం న్యూస్: జగదేవ్‌పూర్ మండలంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు రవిందర్‌రెడ్డి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. నియోజకవర్గ కాంగ్రెస్ అభ్యర్థి తూముకుంట నర్సారెడ్డిని గెలిపించాలని ఆయన ఇంటింటికి తిరుగుతూ ప్రచారం చేస్తూ ఓటర్లను అభ్యర్థించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ అధికారంలోకి వస్తే ఆరు గ్యారంటీలను తప్పకుండా అమలు చేస్తుందన్నారు. కాంగ్రెస్‌తోనే తెలంగాణ రాష్ట్రం అభివృద్ధి చెందుతుం దన్నారు. సుమారు పదేళ్లలో కనీసం ప్రజలకు రేషన్ కార్డులు కూడా ఇవ్వలేని బిఆర్ఎస్ ప్రభుత్వం ప్రజా సంక్షేమాన్ని ఏ విధంగా కాంక్షిస్తుందని ప్రశ్నించారు. గ్రామాల్లో పర్యటించిన కాంగెరస్ నాయకులకు ప్రజలు పోడు భూముల సమస్య, రేషన్ కార్డు సమస్య నిరుద్యోగ సమస్య దళితబంధు, మూడెకరాల భూమి పింఛన్ రుణమాఫీ సమస్యలపై కాంగ్రెస్ నాయకులకు వివరించారు. కాంగ్రెస్ ప్రభుత్వం వస్తే అన్ని సమస్యలు పరిష్కరిస్తామని వారికి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో చెరకు లక్ష్మారెడ్డి, జనార్ధన్‌రెడ్డి, హనుమంతరెడ్డి, భాస్కర్‌రెడ్డి, నర్సింహారెడ్డి, అమరరాము బంగ్లా శ్రీనివాస్‌రెడ్డి, గాల్‌రెడ్డి, పాషా, అజీజ్, శ్రావణ్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థులకు ఓటుపై అవగాహనం

సిద్దిపేట, నవంబర్ 15, మనం న్యూస్ ప్రతినిధి: ప్రజాస్వామ్యంలో ఓటు వజ్రాయుధంలాంటిదని పలువురు పేర్కొన్నారు. బుధవారం ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థులకు ఓటు హక్కు వినియోగంపై కలెక్టర్ ఆదేశాల మేరకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు వక్తలు మాట్లాడుతూ భవిష్యత్తు బాగుండాలంటే ప్రతి ఒక్కరు ఓటును






వినియోగించుకోవాలన్నారు. ప్రజలను చైతన్యవంతులను చేయాల్సిన బాధ్యత విద్యార్థులదే అన్నారు. ఐదేళ్ల కాలం భవిష్యత్తుకు బంగారు బాటలు వేయాలంటే ఓటు తప్పనిసరి అని తెలిపారు. మొదటిసారిగా ఓటు హక్కు పొంది వినియోగించుకునే విద్యార్థులకు ఓటు వేసే విధానంపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి జయదేవ్ ఆచార్య, డిపిఓ దేవకీ దేవి, మున్సిపల్ కమీషనర్ సంపత్‌కుమార్, ప్రిన్సిపల్ ప్రసాద్, వైస్ ప్రిన్సిపల్ వాసం శ్రీనివాస్, పొలిటికల్ సైన్స్ విభాగాధిపతి సుజాత, ఎలక్షన్ మాస్టర్ ట్రైనర్ అయోధ్యారెడ్డి, కో ఆర్డినేటర్‌లు గోపాల సుదర్శనం, కె. శ్రీనివాస్, సి.హెచ్. మధుసూదన్ తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికల నియమావళి ప్రకారం సజావుగా జరిగేలా చూడాలి

### -జనగామ జిల్లా జనరల్ అబ్జర్వర్ రాజామణి



సిద్దిపేట, నవంబర్ 15, మనం న్యూస్ ప్రతినిధి: ఎలక్షన్ కమీషన్ ఆఫ్ ఇండియా మార్గదర్శకాల ప్రకారం ఎన్నికలు జరిగేలా



ప్రతి ఒక్కరు చొరవ చూపాలని జనగామ జిల్లా జనరల్ అబ్జర్వర్ రాజామణి, పోలీస్ అబ్జర్వర్ సుజిత్‌కుమార్‌లు అన్నారు. ఎన్నికల ప్రక్రియలో భాగంగా ఎలక్షన్ కమీషన్ ఆఫ్ ఇండియా ఆదేశాల మేరకు బుధవారం సిద్దిపేట కలెక్టర్ కార్యాలయానికి రాగా జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ప్రశాంత్ జె పాటిల్ ఘన స్వాగతం పలికారు. జనగామ నియోజకవర్గంలోని సిద్దిపేట జిల్లాకు చెందిన చేర్యాల, మద్దూరు, ధూల్మిట్ట, కొమురవెల్లి మండలాల్లో ఎన్నికల ఏర్పాట్లపై చర్చించారు. వీరి వెంట సిద్దిపేట జిల్లా పోలీస్ అబ్జర్వర్ సోనమ్ టెన్సింగ్ బూటియా, సిపి శ్వేతలు ఉన్నారు.



## మూడోసారి ఏర్పాటయ్యేది బిఆర్ఎస్ ప్రభుత్వమే

### బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు బెండె మధు

గజ్వేల్, నవంబర్ 15, మనం న్యూస్: త్వరలో జరగనున్న శాసనసభ ఎన్నికల్లో భాగంగా గజ్వేల్‌లో కేసీఆర్ హ్యాట్రిక్ మెజార్టీతో గెలవడంతోపాటు రాష్ట్రంలో బిఆర్ఎస్ ప్రభుత్వం ఏర్పాటు కావడం ఖాయమని బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు బెండె మధు అన్నారు. బుధవారం బయ్యారం గ్రామంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతిపక్షాలు ఎన్ని కట్టుకథలు చెప్పినా, మాయమాటలు చెప్పినా ప్రజలు నమ్మే స్థితిలో లేరన్నారు. బిఆర్ఎస్ అధికారంలోకి వచ్చాకే గజ్వేల్ నియోజకవర్గ రూపురేఖలు మారిపోయని, గజ్వే ఎమ్మెల్యేగా సీఎం కేసీఆర్ ఎన్నో అభివృద్ధి పనులు చేపట్టారన్నారు. రాష్ట్రంలో అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు ప్రతి ఇంటికి ఏదో ఒక రూపంలో అందుతున్నాయని, ఆ సంక్షేమ పథకాలు బిఆర్ఎస్‌ను మరోసారి అధికారంలోకి తీసుకువస్తాయన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఎంపిపి అమరావతి, జెడ్పిటిసి మల్లేశం, ప్యాక్స్ ఛైర్మన్ వెంకటేష్ గౌడ్, రైతుబంధు సమీర్, మండ అధ్యక్షులు మద్ది రాజిరెడ్డి, వైస్ ఎంపిపి కృష్ణగౌడ్, సర్పంచ్ మద్దూరి శ్రీనివాస్‌రెడ్డి, దయాకర్‌రెడ్డి, వెంకట్‌నర్సింహారెడ్డి, చిన్న మల్లయ్య, భాస్కర్‌రెడ్డి, ఆంజనేయులు, ఎల్లయ్య నాయకులు కుమార్, మోహన్‌బాబు, శ్రీనివాస్, శివకుమార్ పాల్గొన్నారు.



# బిఆర్ఎస్ బీజేపి దొందు దొందే

-ఆరు గ్యారంటీలను ఖచ్చితంగా అమలు చేస్తాం

-తెలంగాణలో కాంగ్రెస్ గెలుపు ఖాయం

-సిద్దిపేట కాంగ్రెస్ అభ్యర్థి పూజల హరికృష్ణ

సిద్దిపేట రూరల్/అర్బన్, నవంబర్ 15, మనం న్యూస్: బిఆర్ఎస్ పాలనలో ప్రజలు విసిగిపోయారని, వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ గెలుపు ఖాయమని సిద్దిపేట నియోజకవర్గ కాంగ్రెస్ అభ్యర్థి పూజల హరికృష్ణ అన్నారు. బుధవారం సిద్దిపేట అర్బన్ మండలం తడకపల్లి, నాంచార్‌పల్లి, పొన్నాల, రూర ల్ మండలంంలోని రావురూకుల, రాంపూర్ గ్రామంలో ఇంటింటికి తిరుగుతూ కాంగ్రెస్ మేనిఫెస్టోలోని ఆరు గ్యారంటీ పథకాలను వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బిఆర్ఎస్ బీజేపిలు దొందుదొందే అన్నారు. ఇటు కేంద్రంలో బీజేపి, అటు రాష్ట్రంలో బిఆర్ఎస్ ప్రజలను





మోసం చేసిందన్నారు. ప్రజలందరూ ఓటును తమ ఆయుధంగా భావించి మంచి భవిష్యత్తు కోసం కాంగ్రెస్ పార్టీకే ఓటేయాలన్నారు. కాంగ్రెస్



హయాంలోనే ఇందిరమ్మ రాజ్యం స్థాపించబడిందని, ఆ పథకాలనే నేడు ప్రతి ప్రభుత్వం కొనసాగిస్తుందన్నారు. బిఆర్ఎస్ నాయకులు కల్లబొల్లి మాటలు తప్ప ప్రజలకు అందించింది తప్ప ఏదీ లేదన్నారు. కాంగ్రెస్ మేనిఫెస్టోను బిఆర్ఎస్ కాపీ కొట్టిందన్నారు. అభివృద్ధి అంటే సిద్దిపేట ఒక్కటే కాదని, పల్లెలన్నీ అభివృద్ధి చెందాలన్నారు. ప్రజలందరి సమస్యలను కాంగ్రెస్ పార్టీ తరుపున నెరవేర్చుతానని ఆయన హామీ ఇచ్చారు.

# వారసత్వ రాజకీయాలకు స్వస్తి పలకాలి

-తండ్రి చేసిన పనులను ప్రస్తావిస్తున్న తనయుడు

-సమస్యలపై అవగాహన లేని నేతలను తరిమేయాలి

-దుబ్బాక నియోజకవర్గ స్వతంత్ర అభ్యర్థి పల్లెటూరు ప్రసాద్

దుబ్బాక, నవంబర్ 15, మనం న్యూస్: త్వరలో జరగనున్న సాధారణ అసెంబ్లీ ఎన్నికల్లో దుబ్బాక నియోజకవర్గంతోపాటు రాష్ట్రంలోనూ వారసత్వ రాజకీయాలకు స్వస్తి పలకాల్సిన అవసరం ఎంతైనా ఉందని దుబ్బాక నియోజకవర్గ స్వతంత్ర అభ్యర్థి పల్లెటూరు ప్రసాద్ అన్నారు. బుధవారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ దుబ్బాక నియోజకవర్గం గురించి అవగాహన లేని నాయకులకు రాజకీయ పార్టీలు టికెట్ల కేటాయింపులు చేశాయని మండిపడ్డారు. నియోజకవర్గ పరిధిలో తన తండ్రి చేసిన పనులను ప్రస్తావిస్తున్నాడు తప్ప తాను ఏం చేస్తాననేది స్పష్టంగా చెప్పలేకపోతున్నారని కాంగ్రెస్ అభ్యర్థిపై ఆరోపించారు. తొగుట మండల కేంద్రం తండ్రి పోరాడి ఏర్పాటు చేసిందని చెప్పిన వ్యక్తి తొగుట మండలం మల్లన్న సాగర్‌లో మునిగిపోతే అడ్రస్ లేకుండాపోయి ఇప్పుడు మల్లన్న సాగర్ గురించి మాట్లాడడం విడ్డూరంగా ఉందన్నారు. కొత్త ప్రభాకర్‌రెడ్డి ఆసుపత్రిలో ఉంటే నియోజకవర్గ సమస్యలు చెప్పాలంటే యశోద ఆసుపత్రి గేటు ముందు లైన్ కట్టాల్సిన అవసరం ఉండకపోవచ్చని ఎద్దేవా చేశారు. ఇంకో పార్టీ నేత కులం పేరుతో మతం



పేరుతో దాడులు చేద్దాం, ఏదైనా మార్పులు రావాలంటే మతోన్మాదం పేరుతోనే అని ప్రకటించడం సిగ్గుచేటన్నారు. కావున ప్రజలు నియోజకవర్గంపై పూర్తి అవగాహన కలఇగి ఉన్న నాయకులనే ఎన్నుకోవాలని ఆయన ప్రజలకు సూచించారు. స్వతంత్ర అభ్యర్థిగా బరిలో దిగిన తన గుర్తు కెమెరా గుర్తు అని అభ్యర్థుల జాబితాలో 10వ నెంబర్‌లో ఉంటుందని, నియోజకవర్గ ఓటర్లంతా కెమెరా గుర్తుకు ఓటేసి తనను గెలిపించాలని ఆయన కోరారు.

# సంగారెడ్డిలో కాంగ్రెస్‌కు భారీ షాక్

-కాంగ్రెస్ పార్టీకి పిసిసి ఉపాధ్యక్షులు గాలి అనిల్ కుమార్ రాజీనామా

పటాన్‌చెరు, నవంబర్ 15, మనం న్యూస్: మెదక్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్, పిసిసి ఉపాధ్యక్షులు గాలి అనిల్‌కుమార్ కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేశారు. పటాన్‌చెరు నియోజకవర్గం రామచంద్రాపురం అశోక్ నగర్‌లోని తన కార్యాలయంలో గాలి అనిల్‌కుమార్ మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీని నమ్ముకొని ఇన్నేళ్లు కష్టపడ్డానని, కష్టపడ్డ వారికి పార్టీలో సముచిత స్థానం లభించడం లేదన్నారు. సొంతడబ్బు ఖర్చు పెట్టుకొని పార్టీ కోసం పని చేశానని, అయినా బిసిలకు కాంగ్రెస్‌లో పూర్తిగా అన్యాయం జరిగిందని వాపోయారు. గత ఐదేళ్ల క్రితం టికెట్ ఇస్తానంటే కాంగ్రెస్ పార్టీలో చేరానని, నాడు, నేడు తనకు మోసమే జరిగిందన్నారు. నేషనల్ పేపర్‌లకు యాడ్‌లు ఇవ్వడంతోపాటు కాంగ్రెస్ పార్టీ అధిష్టాన నాయకులతోపాటు తనకు ఈడి నోటీసులు అందాయన్నారు. ఇంత జరిగినా రాష్ట్ర నాయకత్వం తమను పలకరించలేదని వాపోయారు. దీంతో తీవ్రమనస్థాపానికి గురై కాంగ్రెస్ పార్టీకి, పదవులకు రాజీనామా చేస్తూ ఏఐసిసి ఇంచార్జ్ ఖర్గేకు ఫ్యాక్స్ ద్వారా రాజీనామా పత్రాన్ని అందజేశానన్నారు. మరో రెండు రోజుల్లో తన అనుచరులు, శ్రేయోభిలాషులతో చర్చించి భవిష్యత్ కార్యాచరణ ప్రకటిస్తానన్నారు. ఈ కార్యక్రమంలో నర్సాపూర్ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# పటాన్‌చెరులో హస్తం జోరు

బయాన్ దేవాలయంలో కాట శ్రీనివాస్ గౌడ్ ప్రత్యేక పూజలు

అనంతరం ప్రచారం ప్రారంభం

కొండాపూర్, నవంబర్ 15, మనం న్యూస్: పటాన్‌చెరులోని బయాన్ దేవాలయంలో కాంగ్రెస్ అభ్యర్థి కాట శ్రీనివాస్ గౌడ్ ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్





మైనార్టీ నాయకులు ఆసిఫ్, బిజేపి నాయకులు రాజులు శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో కాంగ్రెస్‌లో చేరగా ఆయన వారిని పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. కాంగ్రెస్ ప్రవేశపెట్టిన ఆరు గ్యారంటీ పథకాలను, ప్రస్తుత ఎమ్మెల్యే వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకువెళ్తూ ప్రజలకు వివరిస్తూ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ గెలుపుకు కృషి చేయాలని వారికి సూచించారు. తెలంగాణ ఇచ్చిన కాంగ్రెస్‌తోనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యమవుతుందన్నారు. ఈకార్యక్రమంలో కాంగ్రెస్ కమిటీ జిల్లా ఐఎన్‌టియుసి అధ్యక్షులు నర్సింహారెడ్డి, ఏఐటియుసి జిల్లా కార్యదర్శి బోయిని ప్రసాద్, సహాయ కార్యదర్శి శివశంకర్, వెంకట్‌రాజం, సంగారెడ్డి, జిల్లా జనరల్ సెక్రటరీ చిన్న ముదిరాజ్, పట్టణ ఉపాధ్యక్షులు రాజశేఖర్‌తోపాటు తదితరులు పాల్గొన్నారు.

# జగ్గారెడి సమక్షంలో కాంగ్రెస్‌లోకి భారీగా చేరికలు



కొండాపూర్, నవంబర్ 15, మనం న్యూస్: కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో ప్రకటించిన ఆరు గ్యారంటీ పథకాలకు ఆకర్షితులై బుధవారం కొండాపూర్ మండల పరిధిలోని తేర్పోల్ గ్రామంలో తెరాస, బీజేపి పార్టీల నుండి పలువుర యువకులు పెద్ద ఎత్తున సంగారెడ్డి కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి జగ్గారెడ్డి సమక్షంలో 80 మంది కాంగ్రెస్ పార్టీ కండువా కప్పుకున్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షులు వై. ప్రభు, కొండాపూర్ ఎంపిటిసి నరసింహారెడ్డి, ఎంపిపి మనోజ్‌రెడ్డి, గొల్లపల్లి సొసైటీ ఛైర్మన్ శ్రీకాంత్‌రెడ్డి, సర్పంచ్ మల్లారెడ్డి, ప్రభుదాస్, నర్సింలు, గ్రామ పార్టీ అధ్యక్షులు ఆంజనేయులు, మంజుర్, మునీర్, మాణిక్యం తదితరులు పాల్గొన్నారు.

# రేపటిలోగా ఓటర్ స్లిప్పుల పంపిణీ పూర్తి చేయాలి

## జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ డాక్టర్ శరత్

సంగారెడ్డి, నవంబర్ 15, మనం న్యూస్‌: ఈనెల 16వ తేదీలోపు ఓటర్ స్లిప్పుల పంపిణీ పూర్తి చేయాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ డాక్టర్ శరత్ అధికారులకు ఆదేశించారు. బుధవారం రిటర్నింగ్ అధికారులు, సహాయ రిటర్నింగ్ అధికారులు, సెక్టోరియల్ అధికారులు, బిఎల్ఓ, సూపర్‌వైజర్లు, నోడల్ అధికారులతో ఆయన టెలీ కాన్ఫరెన్స్ నిర్వమించారు. ఈ సంరద్భంగా ఆయన మాట్లాడుతూ మదర్ రోల్ ప్రింటింగ్, మార్క్డ్ కాపీ తదితర అంశాలపై సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఓటర్ స్లిపుల పంపిణీ చాలా ముఖ్యమైందని, ప్రతి ఒక్క ఓటరుకు తప్పనిసరిగా ఓటరు స్లిప్పు అందించాలన్నారు. పోలింగ్ కేంద్రాల వారీగా ముద్రించిన ఓటర్ స్లిప్పుల పంపిణీ నెల 16 లోపు పూర్తి చేయాలన్నారు. బిఎల్ఓలు, సూపర్‌వైజర్లు, సెక్టోరియల్ అధికారి సమన్వయంతో స్లిప్పులు పంపిణీ చేయాలని సూచిచంఆరు. ప్రతి ఒక్కరు ఓటు హక్కు వినియోగించుకునేలా చూడాలన్నారు. అంతకుముందు డిఆర్ఓ నగేష్ మాట్లాడుతూ మదర్ రోల్ ప్రింటింగ్, మార్క్ కాపీ తదితరాలపై రిటర్నింగ్ సహాయ రిటర్నింగ్ అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ టెలీకాన్ఫరెన్స్‌లో డిఆర్ఓ నగేష్, రిటర్నింగ్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

### –తెలంగాణ సాంస్కృతిక సారథి కళాకారులపై సస్పెన్షన్ వేటు

ఎన్నికల ప్రవర్తన నియమావళిని ఉల్లంఘించిన జిల్లాకు చెంతిన సాంస్కృతిక జిల్లా క ళాకారులైన ఎన్. స్వప్న, యు. భవాని, ఎస్. మల్లేష్‌లపై సస్పెన్షన్ విధిస్తున్నట్లు జిల్లా ఎన్నికల అధికారి డాక్టర్ శరత్ బుధవారం ఉత్తర్వులు జారీ చేశారు. ఎన్నికల షెడ్యూల్ విడుదల నుండి నుండి ప్రవర్తనా నియమావళి అమలులోకి వస్తుందని, కానీ కమీషన్ ఆదేశాలను బేఖాతరు చేస్తూ తెలంగాణ సాంస్కృతిక సారథి కళాకారులకు రాజకీయ ప్రచార కార్యక్రమంలో,



ఊరేగింపుల్లో , వేదికల్లో పాల్గొనకూడదన్నారు. కానీ వాటిని ఉల్లగించిన సదరు వ్యక్తులపై విచారణ జరిపిన అనంతరం రాజకీయ పార్టీల తరుపున ప్రచారం చేస్తూ పాటలు పాడుతున్నట్లు రుజువైనందున వారిని తక్షణమే విదుల నుండి సస్పెండ్ చేస్తున్నట్లు ఆయన తెలిపారు.

# బహుజన బిడ్డను ఆదరించండి



### -పటాన్‌చెరు నియోజకవర్గ అభివృద్ధి చేతల్లో చూపిస్తా

### -పటాన్‌చెరు బిఎస్పీ ఎమ్మెల్యే అభ్యర్థి నీలం మధు ముదిరాజ్

పటాన్‌చెరు, నవంబర్ 15, మనం న్యూస్‌: అవినీతి అక్రమ పాలకులకు బుద్ధి చెప్పేలా ప్రజలంతా విజ్ఞతతో తమ ఓటు హక్కును వినియోగించుకొని బిఎస్పీ పార్టీకి అవకాశం ఇవ్వాలని పటాన్‌చెరు బిఎస్పీ ఎమ్మెల్యే అభ్యర్థి నీలం మధు ముదిరాజ్ కోరారు. అమీన్‌పూర్ మున్సిపల్ పరిధిలోని పలు వార్డుల్లో బుధవారం ఇంటింటి ప్రచారంన ఇర్వహించారు. ఈ సంరద్భంగా ఆయన మాట్లాడుతూ బిఎస్పీకి మద్ధతు ఇచ్చిఒక్క అవకాశం ఇవ్వాలని, తనకు ఎమ్మెల్యేగా అవకాశం ఇస్తే పటాన్‌చెరు అభివృద్ధి చేతల్లో చేసి చూపిస్తానన్నారు. గత పాలకుల మాదిరిగా మాయమాటలు చెప్పి మధ్యపెట్టనన్నారు. జనాభాకు అనుగుణంగా తనను గెలిపించిన వంద రోజుల్లోనే అమీన్‌పూర్ మున్సిపాలిటీకి సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి తీసుకువస్తానని హామీ ఇచ్చారు. విద్యకు పెద్దపీట వేస్తూ ప్రభుత్వ జూనియర్, డిగ్రీ కళాశాలల ఏర్పాటుకు కృషి చేస్తానన్నారు. కావున ప్రజలంతా ఈనెల 30న జరిగే ఎన్నికల్లో తమ ఓటును ఏనుగు గుర్తుపై వేసి బిఎస్పీ పార్టీని అఖండ మెజార్టీతో గెలిపించాలని ఆయన కోరారు. అనంతరం పలువురు యువకులు నీలం మధుకు మద్ధతుగా బిఎస్పీలో చేరారు. వారికి ఆయన పార్టీ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు. ఈ



కార్యక్రమంలో స్థానిక కౌన్సిలర్ కొల్లూరు మల్లేష్, అన్వర్ పటేల్, తిరుమల్‌రెడ్డి, దండు జ్ఞానేశ్వర్ కుమార్, వీరేష్, రమేష్, పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రమాదవశాత్తు ట్రాక్టర్ బోల్తా

### -గాయపడిన పంచాయతీ సిబ్బంది మైసయ్య



మిరుదొడ్డి, నవంబర్ 15, మనం న్యూస్‌: అక్బర్‌పేట భూంపల్లి మండల పరిధిలోని అక్బర్‌పేట పంచాయతీ సిబ్బందిగా విధులు నిర్వహిస్తున్న చెత్తబండి ట్రాక్టర్ డ్రైవర్ కుంట మైసయ్య విధి నిర్వహణలో భాగంగా చెత్తను గ్రామంలో కలెక్షన్ చేసుకొని డంపింగ్‌లో చెత్తను వేయడానికి వెళ్లగా ప్రమాదవశాత్తు ట్రాక్టర్ అదుపుతప్పి బోల్తా పడింది. ఈ ప్రమాదంలో మైసయ్యకు గాయాలు కాగా అక్కడి స్థానికులు వెంటనే మైసయ్యను భూంపల్లి ప్రభుత్వాసుపత్రికి తరలించి ప్రథమ చికిత్స చేయించారు. అనంతరం సిద్దిపేట ప్రభుత్వాసుపత్రికి మెరుగైన వైద్య చికిత్స నిమిత్తం తరలించారు. విషయం తెలుసుకున్న ఎస్సీ ఎస్టీ కమీషన్ ఛైర్మన్ బక్కి వెంకటయ్య మైసయ్యను ఆసుపతిరలో పరామర్శించి ఆరోగ్య వివరాలను అడిగి తెలుసుకున్నారు. మెరుగైన వైద్యం అందించాలని వైద్యులకు సూచించారు. అనంతరం మైసయ్యకు తక్షణ సాయంకింద రూ.5 వేల ఆర్థిక సాయం అందించారు. ఆయన వెంట నాయకులు జన్నారెడ్డి, మైసయ్య, కుటుంబ సభ్యులు గణేష్, నాగరాజు ఉన్నారు.

# కుటుంబ కలహాలతో యువకుడు ఆత్మహత్య



పాపన్నపేట, నవంబర్ 15, మనం న్యూస్‌: కుటుంబ కలహాలతో ఉరి వేసుకొని ఓ యువకుడు ఆత్మహత్య చేసుకున్న సంఘటన మండల పరిధిలోని రామతీర్థం గ్రామంలో బుధవారం చోటు చేసుకుంది. ఏఎస్ఐ గాలయ్య తెలిపిన వివరాల ప్రకారం గ్రామానికి చెందిన తాడూరి ఎల్లయ్య కిష్టమ్మలకు ముగ్గురు సంతానం, గత 12 ఏళ్ల కిందట ఎల్లయ్య మృతి చెందగా నాటి నుండి కిష్టమ్మ వ్యవసాయ పనులు చేసుకుంటూ జీవనం సాగిస్తుంది. అందులో పెద్దవాడైన సుమాన్(21)కూలీ పనులు చేసుకుంటూ చేదోడువాదోడుగా ఉంటున్నాడు. ఈ క్రమంలో మంగవారం రాత్రి కిష్టమ్మ డ్వాక్రా గ్రూపులో చిట్టి డబ్బులు తీసుకుంది. దీంతో చిట్టి డబ్బులు ఎందుకు తీసుకున్నావని సుమన్ తల్లి కిష్టమ్మతో గొడవ పడ్డాడు. దీంతో తలిల భయపడి నార్సింగిలోని తన చెల్లి ఇంటికి వెళ్లిపోయింది. ఈ క్రమంలో సుమన్ ఇంట్లోని ఓ గదిలోకి వెళ్లి ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. బుధవారం ఉదయం అటుగా వెళ్లిన బంధువులు గమనించి కిష్టమ్మకు సమాచారం అందించారు. పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని పరశీలించి శవాన్ని పోస్టుమార్టం నిమిత్తం మెదక్ ఏరియా ఆసుపత్రికరి తరలించి, కిష్టమ్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

# పద్మ గెలిస్తే మరో పదేళ్లు వెనక్కి

### -మెదక్ కాంగ్రెస్ అభ్యర్థి మైనంపల్లి రోహిత్



పాపన్నపేట, నవంబర్ 15, మనం న్యూస్‌: మెదక్ ప్రజలు రెండు పర్యాయాలు పద్మను గెలిపిస్తే మెదక్ పదేళ్లు వెనక్కి వెళ్లిందని, ఈసారి గెలిపిస్తే మరో పదేళ్లు వెనక్కి వెళ్తుందని కాంగ్రెస్ పార్టీ మెదక్ అభ్యర్థి మైనంపల్లి రోహిత్ అన్నారు. బుధవారం పాపన్నపేట మండల పరిధిలోని కొంపల్లి, చీకోడు, కొత్త లింగాయిపల్లి, పాత లింగాయిపల్లి, మొదలుకుంట తాండ, నర్సింగరావుపల్లి తాండ, రామతీర్థం ముద్దాపూర్, లక్ష్మీనగర్, శానాయిపల్లి, తుమ్మలపల్లి గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరు హస్తం గుర్తుకు ఓటేసి తనను ఆదరించాలని కోరారు. పద్మాదేవేందర్‌రెడ్డిని గెలిపిస్తే మెదక్ మరో పదేళ్లే వెనక్కి పోతుందని, పద్మారెడ్డికి దాచుకోవడం తప్ప అభివృద్ధి చేయడం తెలియదని, ఈ పదేళ్లలో మెదక్ మొత్తం అందినకాడికి దోచుకుందని, తానే కాకుండా సిద్దిపేట మంత్రి హరీష్‌రావుకు మెదక్ నుండి కార్యాలయాలను దోచిపెట్టి పంపిందని విమర్శించారు. మండలంలో 40 గ్రామ పంచాయతీలుంటే నూతన గ్రామ పంచాయతీలు కలిసి కేవలం నాలుగు గ్రామాల్లోనే డబుల్ బెడ్‌రూమ్ ఇండ్లు నిర్మించారని, డబుల్ ఇండ్లు ఇచ్చిన గ్రామాల్లోనే ఓట్లు అడగాలని సవాల్ విసిరారు. డిసెంబ్ 3 తర్వాత మెదక్ నియోజకవర్గ ప్రజలకు మంచి రోజులు రాబోతున్నాయన్నారు. రోహిత్ వెంట కిసాన్ సెల్ మెదక్ జిల్లా అధ్యక్షులు ప్రభాకర్‌రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు గోవింద్ నాయక్, మండల సీనియర్ నాయకులు ప్రశాంత్ రెడ్డి తదితరులు ఉన్నారు.

# పటాన్‌చెరులో జోరు పెంచిన బిఆర్‌ఎస్

### -ఏకగ్రీవ మద్దతు ప్రకటించిన సోమవంశీ ఆర్య క్షత్రియ సమాజం
### -బిఆర్‌ఎస్‌లో చేరిన వివిధ పార్టీల నాయకులు



పటాన్‌చెరు, నవంబర్ 15, మనం న్యూస్ః పటాన్‌చెరులో బిఆర్‌ఎస్ జోరు పెరిగింది. బిఆర్‌ఎస్‌కు మద్దతుగా రేషన్ డీలర్లు, సోమవంశీ ఆర్య క్షత్రియ సమాజం ఆత్మీయ సమ్మేళన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డి హాజరై మాట్లాడారు. ప్రజల ఆశీస్సులతో పటాన్‌చెరు నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేశానన్నారు. తొమ్మిదిన్నరేళ్లలో పేదలకు అనేక సంక్షేమ పథకాలను ప్రభుత్వం అమలు చేసిందన్నారు. రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో గెలిపిస్తే ప్రతి ఇంటికి కేసీఆర్ బీమా పథకాన్ని



ప్రవేశపెట్టడం జరుగుతుందని, దీని మూలంగా కుటుంబ పెద్ద మరణిస్తే ఆ కుటుంబానికి రూ. 5 లక్షల ఆర్ధిక సాయం అందుతుందన్నారు. గత ప్రభుత్వాల నిర్లక్ష్యం మూలంగా పటాన్చెరు నియోజకవర్గ అభివృద్ధికి ఆమడ దూరంలో నిలిచిందన్నారు. ఈసందర్భంగా సోమవంశీ ఆర్య క్షత్రియ సమాజం సభ్యులు మహిపాల్‌రెడ్డికి ఏకగ్రీవ మద్దతు ప్రకటించారు. అదేవిధంగా పటాన్‌చెరు పట్టణంలోని వ్యవసాయ మార్కెట్ యార్డు అసోసియేషన్ అధ్యక్షులు మల్లికార్జున్, ప్రధాన కార్యదర్శి అతిక్ ఆధ్వర్యంలోని బృందం తిరిగి ఎమ్మెల్యేగా గెలిపిస్తామని సంపూర్ణ మద్దతు ప్రకటించారు. అనంతరం రామచంద్రాపురం ఎల్ఐజి, మ్యాక్ సొసైటీలకు చెందిన ఆయా పార్టీల నాయకులు మహిపాల్‌రెడ్డి సమక్షంలో బిఆర్‌ఎస్‌లో చేరారు. ఈ కార్యక్రమంలో పటాన్‌చెరు ఏఎంసి ఛైర్మన్ విజయ్‌కుమార్, మాజీ కార్పొరేటర్ శంకర్ యాదవ్, రేషన్ డీలర్ల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు నాయికోటి రాజు, షకీల్, సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



---

# దోపిడీదారులకు కొమ్ముకాసే పార్టీలను ఓడించాలి

### సిపియం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు అతిమేల మాణిక్

పటాన్‌చెరు, నవంబర్ 15, మనం న్యూస్ః పటాన్‌చెరు సిపియం అభ్యర్థి జొన్నలగడ్డ మల్లికార్జున్‌ను గెలిపించాలని పటాన్‌చెరు పట్టణంలోని మార్క్స్ నగర్, గౌతమ్ నగర్ కాలనీల్లో సిపియం ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు అతిమేల మాణిక్, జిల్లా కమిటీ సభ్యులు యాదగిరిలు మాట్లాడుతూ దోపిడీదారులకు కొమ్ముకాసే పార్టీలను ఓడించాలని, ప్రజల పక్షాన నిరంతరం పోరాడే సిపియం పార్టీని గెలిపించాలని కోరారు. పాలక వర్గాలు గత ఎన్నికల సందర్భంగా






ఇచ్చిన మామీలు గాలికి వదిలేసి ప్రజలపై భారాలు వేసి ప్రజా వ్యతిరేక విధనాలకు పాల్పడ్డాయన్నారు. కార్మికుల, రైతులు, వ్యవసాయ కూలీలు, దళితులు, గిరిజనులతోపాటు అన్ని రంగాల వారు నేడు సమస్యలపై పోరాడుతున్నారన్నారు. ప్రజలకు అండగా ఎర్ర జెండా మాత్రమే నిలుస్తుందన్నారు. కావున ప్రతి ఓటరు సుత్తి కొడవలి చుక్క గుర్తుకు ఓటేసి కార్మిక నాయకుడైన జొన్నలగడ్డ మల్లికార్జున్‌ను గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపియం నాయకులు సిఐటియు నాయకులు జైజ్ కుమార్, అర్జున్, ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు మహేష్, నాయకులు హరీష్, విష్ణు, బాలమణి, గీత, వాణి తదితరులు పాల్గొన్నారు.

---



# బిఆర్ఎస్ పార్టీ గెలుపు ఖాయం

### తిరుపతిరెడ్డి

కొండాపూర్, నవంబర్ 15, మనం న్యూస్ః త్వరలో జరిగే ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ గెలుపు ఖాయమని సంగారెడ్డి అసెంబీల ఎన్నికల ఇంచార్జ్ తిరుపతిరెడ్డి అన్నారు. సంగారెడ్డి నియోజకవర్గంలో చింత ప్రభాకర్ అందుబాటులో ఉండి ప్రజలకు ఆపదలో అండగా నిలుస్తున్నారన్నారు. బుధవారం సంగారెడ్డి అసెంబ్లీ ఎన్నికల ఇంచార్జ్ తిరుపతిరెడ్డి, పార్టీ అధ్యక్షులు మేకం విటల్ ఆధ్వర్యంలో విలేకర్ల సమావేశం నిర్వహించి మాట్లాడారు. నియోజకవర్గంలో బిఆర్ఎస్ అభ్యర్థి చింతా ప్రభాకర్ గెలుపు ఖాయమని వారు ధీమా వ్యక్తం చేశారు. ప్రజల్లో ఎల్లప్పుడూ ప్రజల మనిషిగా కలిసిపోతూ ప్రజలకు ఏ కష్టం వచ్చినా కార్యకర్తలకు ఏ కష్టం వచ్చినా నిత్యం అందుబాటులో ఉండి వారి సమస్యలను ఆయన పరిష్కరిస్తున్నాడన్నారు. అనంతరం పార్టీ మండల అధ్యక్షులు విటల్ మాట్లాడుతూ కొండాపూర్ మండలంలో తెరాస ప్రభుత్వం సంక్షేమ పథకాలు, ప్రజలకు అందుబాటులో ఉండి సేవలందిస్తున్న చింత ప్రభాకర్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని కొండాపూర్ ప్రజలను, కార్యకర్తలను ఆయన కోరారు.

---



## చింతా ప్రభాకర్ సమక్షంలో మైనార్టీ యువకుల చేరిక

సంగారెడ్డి, నవంబర్ 15, మనం న్యూస్ః సంగారెడ్డి మండల కలబ్‌గూర్ వార్డు సభ్యుడు ఆసిఫ్, మైనార్టీ యువకులు బిఆర్ఎస్ అభ్యర్థి చింతా ప్రభాకర్ ఆధ్వర్యంలో బుధవారం పార్టీలో చేరారు. సదాశివపేట పట్టణంలోని చింతా ప్రభాకర్ క్యాంప్ కార్యాలయ ఆవరణలో పార్టీలో నూతనంగా చేరిన వారికి పార్టీ కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మైనార్టీల సంక్షేమానికి ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. అనంతరం పార్టీలో చేరిన సభ్యులు మాట్లాడుతూ బిఆర్ఎస్ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు బాగున్నాయని, వాటికి ఆకర్షితులై పార్టీలో చేరుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షులు చక్రపాణి, నాయకులు పాల్గొన్నారు.

# ప్రగతికి పట్టం కట్టాలి




**-కుటుంబ మనిషి హరీష్‌రావు**

**-మరింత అభివృద్ధి జరగాలంటే బిఆర్ఎస్‌కే ఓటేయాలి**



సిద్దిపేట, నవంబర్ 15, మనం న్యూస్ ప్రతినిధిః బిఆర్ఎస్ పాలనలో రాష్ట్రం ప్రగతి పథాన ముందుకు దూసుకుపోతుందని, భవిష్యత్తులో మరింత అభివృద్ధి చెందాలంటే బిఆర్ఎస్‌కు పట్టం కట్టాలని బిఆర్ఎస్ నేతలన్నారు. తెలంగాణ రాష్ట్ర శాసనసభ ఎన్నికల్లో భాగంగా బిఆర్ఎస్ పార్టీ బుధవారం ప్రచారం నిర్వహించింది. పట్టణంలోని 17, 37వ వార్డులో మున్సిపల్ మాజీ ఛైర్మన్ రాజనర్సు పాల్గొని ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కళ్ల ముందే అభివృద్ధి కనబడుతుందని, ఇంటి ముందే ఉండే నాయకుడు హరీష్‌రావు అని ఆయన అన్నారు. అందరం కలిసికట్టుగా భారీ మెజార్టీతో హరీష్‌రావును గెలిపించాలన్నారు. రాష్ట్రంల ఎక్కడా లేని అభివృద్ధి సిద్దిపేటలో జరిగిందని, మహానగరాలకు ధీటుగా సిద్దిపేట అభివృద్ధి చెందిందన్నారు. ఒకప్పుడు జీవనాధారం లేక వలసలు పోయే రోజు నుండి సిద్దిపేటకే వివిధ రాష్ట్రాల నుండి వలసలు వస్తున్నారని ఆయన అన్నారు. ఇంటింటికి తిరిగి బిఆర్ఎస్ అభివృద్ధిపై ప్రచురించిన కరపత్రాలను, పుస్తకాలను అందిస్తూ ప్రజలకు వివరించారు.

సిద్దిపేట అర్బన్ మండలం బక్రిచెప్యాల, దమ్మనగారిగూడెం, పొన్నాల గ్రామాలలో సుడా ఛైర్మన్ మారెడ్డి రవిందర్‌రెడ్డి బిఆర్ఎస్ పార్టీ ప్రచారంలో పాల్గొని ప్రజలకు బిఆర్ఎస్ పార్టీ హయాంలో జరిగిన పనులను ప్రజలకు



వివరించారు. రాష్ట్ర వ్యాప్తంగా అభివృద్ధి మరింత సాధించాలంటే టీఆర్ఎస్ పార్టీకే పట్టం కట్టాలన్నారు. సిద్దిపేటలో వార్ వన్ సైడేనని, హరీష్‌రావును బంపర్ మెజార్టీతో గెలిపించాలన్నారు. సిద్దిపేటలో ఇతర పార్టీల ప్రచారం నామమాత్రమే అన్నారు. ప్రతి కుటుంబానికి సీఎం కేసీఆర్ అందించిన సంక్షేమ పథకాలు అందాయని, బంగారు తెలంగాణ సిద్ధించాలంటే సీఎం కేసీఆర్‌తోనే సాధ్యమన్నారు. ఎక్కడా లేని విధంగా డబుల్ బెడ్‌రూమ్ ఇండ్లు, ఇంటి ముందుకే నల్లా నీరు, వృద్ధులకు భరోసాగా ఆసరా పింఛన్‌లు, ఆపదలో ఇంటికి పెద్ద దిక్కుగా హరీష్‌రావు ఉన్నాడన్నారు. ఎన్నికల సమయంలో ఇతర పార్టీల నాయకులు మాయమాటలు చెప్పి మోసం చేస్తారని, వారి మాటలు నమ్మి భవిష్యత్తు ఆగం చేసుకోవద్దన్నారు. ఊరంతా ఒక్కతాటిపై ఉండి బిఆర్ఎస్ పార్టీకి భారీ మెజార్టీ ఇవ్వాలన్నారు. సిద్దిపేట మెజార్టీకై రాష్ట్రమంతా చూస్తుందని, మంత్రి హరీష్‌రావుకు భారీ మెజార్టీ ఇచ్చి సిద్దిపేట పేరును నిలబెట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్లు సాకి బాల్‌లక్ష్మి ఆనంద్, బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కొండం సంపత్‌రెడ్డి, సర్పంచ్‌లు శ్యామ్‌సుందర్‌రెడ్డి, తన్నీరు రేణుక శ్రీనివాస్, ఎంపిపి సవిత ప్రవీణ్‌రెడ్డి, ఎంపిటిసిలు బోనాల రంగం, మమత యాదగిరి, బిఆర్ఎస్ అర్బన్ మహిళా విభాగం అధ్యక్షురాలు చంద్రకళ, అర్బన్ శాఖ అధ్యక్షులు ఎద్దు యాదగిరి, యూత్ విభాగం నాయకులు విజయ్, నరేష్, తిరుపతి, సంపత్ యాదవ్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



**-నారాయణరావుపేటలో...** నారాయణరావుపేట మండలం గుర్రాలగొంది గ్రామంలో బిఆర్ఎస్ పార్టీ ప్రచారంలో భాగంగా ఎంపిపి ఒగ్గు బాలకృష్ణ



మాట్లాడుతూ భవిష్యత్ తరాలు బాగుండాలంటే బిఆర్ఎస్ పార్టీకే ఓటేయాలన్నారు. సీఎం కేసీఆర్ ఆధ్వర్యంలో ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేవపెట్టి రాష్ట్రాన్నే దేశానికి ఆదర్శంగా నిలిపారన్నారు. ప్రతి గ్రామంలో అర్హులైన నిరుపేదలకు డబుల్ బెడ్‌రూమ్ ఇండ్లు, ఇంటి ముందుకే నల్లా నీళ్లు, పొలాలన్నీ పచ్చగా ఉండేలా కాళేశ్వరం గోదావరి జలాలను తీసుకువచ్చిన ఘనత సీఎం కేసీఆర్‌దే అన్నారు. ఇంటి ఆడబిడ్డలు బాగుండాలనే ఉద్దేశంతో కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్, తల్లి బిడ్డలు క్షేమంగా ఉండేందుకు కేసీఆర్ కిట్ వంటి ఎన్నో బృహత్తర పథకాలు తీసుకువచ్చిన పార్టీ బిఆర్ఎస్ అన్నారు. నేడు ప్రతి పల్లెలో ప్రజలందరూ సంతోషంగాఉన్నారంటే అది బిఆర్ఎస్ పార్టీతోనే అన్నారు. పల్లెల పేరు ఢిల్లీ దాకా చేరిందని, ఢిల్లీలో ఎన్నో అవార్డులు తెచ్చిన ఘనత మంత్రి హరీష్‌రావుకే చెందుతుందన్నారు. మంత్రి హరీష్‌రావుకు గతం కంటే అత్యధిక మెజార్టీ ఇచ్చి తన రికార్డులను తానే బద్దలు కొట్టేలా ప్రతి ఒక్కరు సహకరించాలన్నారు. ప్రతిపక్షాలు మాయమాటలు చెప్పి మోసం చేస్తారని, వారి మాటలను నమ్మవద్దన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ఆంజనేయులు, ఎంపిటిసి హరీష్, రవిందర్‌రావు, వైస్ ఎంపిపి సంతోష్, నాయకులు ఎల్లారెడ్డి తదితరులు



పాల్గొన్నారు.

**-చిన్నకోడూరులో....** చిన్నకోడూరు మండల పరిధి మైలారం గ్రామంలో బిఆర్ఎస్ ఇంటింటి ప్రచారం కొనసాగింది. బిఆర్ఎస్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను వివరిస్తూ ప్రజాప్రతినిధులు ఓట్లను అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి రాధాకృష్ణశర్మ, ఎంపిపి మాణిక్యరెడ్డి, వైస్ ఎంపిపి కీసరి పాపయ్య, ఏఎంసి ఛైర్మన్ కొండం వనిత రవిందర్‌రెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు కాముని శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.











